A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక



సంచిక :01 సంపుటి : 166 బుధవారం 17 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /


# వైసీపీకి షాక్..

## అసంతృప్తులే చంద్రబాబు రాజ్యసభ టార్గెట్.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 16:

చంద్రబాబు రాజ్యసభ ఎన్నికలపై దృష్టి పెట్టారు. ఒకవైపు సాధారణ ఎన్నికల వ్యూహాల్లో ఆయన బిజీగా ఉండగా%ా% ఇప్పుడు రాజ్యసభ ఎన్నికలు సమీపిస్తున్నాయి.అందులో ఒక స్థానాన్ని దక్కించుకుంటే ఎన్నికల ముంగిట అధికార పార్టీకి గట్టి దెబ్బ కొట్టవచ్చని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లో రాజ్యసభ సీటు కొట్టాలని బలమైన ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. చంద్రబాబు ఎత్తుగడలను గమనిస్తున్న జగన్ కొత్త వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు.

ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు ఎంపీలు ఏప్రిల్ 2న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో వారి స్థానంలో కొత్త వారి ఎంపిక అనివార్యంగా మారింది. ఇందుకు సంబంధించి మార్చిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ డిసైడ్ అయ్యింది. ఈ ముగ్గురు రాజ్యసభ సభ్యులను ఎమ్మెల్యేలు ఎన్నుకోవాల్సి ఉంటుంది. ప్రతి 40 మంది ఎమ్మెల్యేలు ఒక ఎంపీ ని ఎన్నుకోనున్నారు. అయితే ఈ లెక్క చూస్తే వైసీపీకి మూడు స్థానాలు దక్కినట్టే. కానీ ఎన్నికల ముంగిట సమీకరణలు మారుతున్నాయి. చాలామంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు జగన్ టికెట్లు నిరాకరిస్తున్నారు. దీంతో వారిలో అసంతృప్తి నెలకొంది. అవకాశాలు ఉన్నవారు పక్క పార్టీలో చేరుతున్నారు. మిగతావారు సైలెంట్ అయ్యారు. సరిగ్గా ఇటువంటి సమయంలో రాజ్యసభ ఎన్నికల రావడంతో.. వీరంతా పట్టు బిగించే అవకాశాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో వైసీపీ 151 స్థానాల్లో గెలుపొందింది. టిడిపి 23 స్థానాలకే పరిమితమైంది. జనసేన ఒక స్థానంతో సరిపెట్టుకుంది. అయితే టిడిపికి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీలోకి ఫిరాయించారు. అదే సమయంలో వైసీపీ నాయకత్వాన్ని విభేదించి నలుగురు ఎమ్మెల్యేలు టిడిపి వైపు వచ్చారు. గత ఏడాది మార్చిలో ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. మొత్తం ఆరు స్థానాలకు గాను.. అన్ని సీట్లు వైసిపి దక్కించుకునే ఛాన్స్ ఉంది. కానీ అనూహ్యంగా టిడిపి ఆరో స్థానానికి పోటీ పెట్టింది. టిడిపి నుంచి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలతో కలిపి సునాయాసంగా విజయం సాధిస్తామని వైసిపి భావించింది. కానీ వైసీపీ నుంచి క్రాస్ ఓటింగ్ జరగడంతో టిడిపి అభ్యర్థి విజయం సాధించారు. ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల్లో సైతం అదే రిపీట్ అవుతుందని టిడిపి భావిస్తోంది.

తాజాగా జగన్ 25 మంది సిటింగ్లకు మొండి చేయి చూపారు. వారంతా టిడిపి, జనసేన వైపు చూస్తున్నారు. ఎప్పటికి టిడిపికి 23 స్థానాలు ఉన్నాయి. మరో 17 మంది ఎమ్మెల్యేలను ఆకర్షించగలిగితే ఒక రాజ్యసభ స్థానం టిడిపి దక్కించుకునే అవకాశం ఉంది. అందుకే చంద్రబాబు ప్రత్యేక వ్యూహం రూపొందిస్తున్నారు. బలమైన రాజకీయ నేపథ్యమున్న నేతను గుర్తించే పనిలో పడ్డారు. భారీగా ఖర్చు చేయడం ద్వారా రాజ్యసభ స్థానాన్ని సునాయాసంగా కైవసం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే అంత ఖర్చు పెట్టడానికి ఎవరున్నారు? అనే కసరత్తు లోలోపల జరుగుతోంది. ఒకవైపు సాధారణ ఎన్నికలకు వ్యూహాలు రూపొందిస్తూనే.. మరోవైపు రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి కీలక బాధ్యతలను సీనియర్లకు అప్పగించినట్లు సమాచారం. అయితే ఎవరు పోటీ చేస్తారన్న దానిపై చివరి వరకు గోప్యత పాటించాలని చంద్రబాబు భావిస్తున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.



## టిడిపిలోనే ఉంటా


## గాలి వార్తలు నమ్మకండి.

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 16:

గత కొన్నిరోజులుగా వంగవీటి రాధా టీడీపీ నుంచి వైసీపీలోకి మారుతున్నారనే ప్రచారం జరిగింది.. తాజాగా ఈ ప్రచారానికి వంగవీటి రాధా ఫుల్ స్టాప్ పెట్టారు.తాను టీడీపీ వీడే ప్రసక్తే లేదని, అవన్నీ గాలి పార్టీ గాలి వార్తలని స్పష్టం చేశారు..

అంతే కాకుండా రాష్ట్రం బాగుపడాలంటే, మీకు కనీసం ఆత్మతృప్తి కావాలంటే వైసీపీ నేతలే టీడీపీలోకి రమ్మని ఆహ్వానిస్తున్నానని చెప్పారు.. పలువురు వైసీపీ నేతలను రాధ టీడీపీలోకి ఆహ్వానించినట్టు తెలుస్తోంది.

## కర్నూల్ ఎంపీ సంజీవ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు.



ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 16:

కర్నూల్ మాజీ ఎంపీ సంజీవ్ కుమార్ ఇటీవల పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన రాజీనామా చేయడం వెనుక ఉన్న కారణాన్ని వివరించారు సంజీవ్.తన వద్దకు ఓ ఐఏఎస్ అధికారిని పంపించి రూ.5 నుంచి రూ.10 కోట్ల వరకు లంచం ఇస్తే టికెట్ ఇస్తామని చెప్పించారని కానీ తాను ఇలాంటి పనులకు పాల్పడను కాబట్టి మర్యాదపూర్వకంగా పార్టీ నుంచి తప్పుకున్నానని తెలిపారు.గత రెండేళ్ల నుంచి పార్టీలో అసంతృప్తి ఉన్నప్పటికీ ఎందుకులే అని వదిలేసానని ఇక తన వల్ల కాలేదని సంజీవ్ కుమార్ తెలిపారు. కర్నూల్ అభివృద్ధి కోసం తాను అధికార పార్టీని ఏమీ అడగలేని పరిస్థితి నెలకొందని ఇలాంటి సమయంలో ఇక పార్టీతో ఉండటం వృథా అనిపించిందని పేర్కొన్నారు. ఎస్సీలకు బీసీలకు టికెట్లు ఇచ్చినప్పటికీ వారి పనులన్నీ రెడ్డి కులానికి చెందినవారే చూసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేసారు. కొన్ని కారణాల వల్ల వారి పేర్లను బయట చెప్పలేనని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తా.!

### - ఏపీ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల.


ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 16:

ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల నియామకం అయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా తన నియామకం పట్ల షర్మిల సంతోషం వ్యక్తం చేశారు.తనపై విశ్వాసం ఉంచినందుకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ లకు షర్మిల ధన్యవాదాలు తెలిపారు. ఇక తన నియామకంలో సహకరించిన ఏపీ కాంగ్రెస్ ఇంఛార్జ్ మాణిక్కం ఠాగూర్ కు కూడా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో కలిసి పని చేయబోతున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. అలాగే పార్టీ ఏపీ తాజా మాజీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు, ఏపీలోని పార్టీ ముఖ్య నేతల సహకారంతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి అహర్నిషలు పని చేస్తానని షర్మిల అన్నారు.



కాగా వైఎస్ఆర్టీపీ చీఫ్ గా ఉన్న షర్మిల ఇటీవల తన పార్టీని ఏఐసీసీ చీఫ్ ఖర్గే, పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. అదే రోజు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్టీ తనకు ఏ బాధ్యతలు అప్పజెప్పినా మనస్ఫూర్తిగా చేస్తానని షర్మిల ప్రకటించారు. అయితే ఆమెను ఏపీ కాంగ్రెస్ చీఫ్ గా నియమించనున్నారని వార్తలు వచ్చాయి. ఆ వార్తలను నిజం చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం ఇవాళ షర్మిలకు కీలక బాధ్యతలు అప్పజెప్పారు

## సిపిఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు.



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 16:

చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ కేసులో 17%ా% సుప్రీం కోర్టు భిన్నాభిప్రాయాలు పై సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నాయుడు పై ఉన్న స్కిల్ డెవలప్మెంట్ కేసులో 17%ా% వర్తిస్తాదా, వర్తించదా అనే అంశంపై ఈరోజు తీర్పు రావాల్సి ఉన్నా.సుప్రీం కోర్టులోనే త్రిసభ్య న్యాయమూర్తులలో భిన్నభిప్రాయాలు వెలువడిందని, ముమ్మాటికి ఇందులో రాజకీయ జోక్యం చోటుచేసుకుందని వ్యాఖ్యలు చేశారు.

బీజేపీకి ఎవరైతే అనుకూలంగా ఉన్నారో వాళ్లపై కేసులు ఉండవని.. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నటువంటి రాజకీయ పార్టీలు, ఆ పార్టీ నాయకులు మీద ఎప్పుడు గానీ కత్తులు వేలాడుతూనే ఉంటుందని ఆరోపించారు. ఆ తరహాలోనే ఈ కేసులో కూడా 17%ా% వర్తిస్తదా, వర్తించదా అనే అంశం వేలాడుతూనే ఉంటుందే తప్ప ఒక కొలిక్కి వచ్చేదానికి అవకాశం లేదని తెలిపారు. ఇందులో న్యాయ వ్యవస్థ కూడా ఒక రకమైన గేమ్ ను ఆడుతుందని తాను అభిప్రాయపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇది ఒక రకమైన రాజకీయ బెదిరింపు, ఒత్తిడి తప్ప మరొకటి లేదని ఆరోపించారు.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై జడ్జిల భిన్నాభిప్రాయాలు..నిర్ణయం సీజేకు బదిలీ.!

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జనవరి 16:

గతేడాది ఏపీ స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుపై నమోదు చేసిన కేసుకు సెక్షన్ 17ఏ వర్తిస్తుందా లేదా అన్న దానిపై సుప్రీంకోర్టు ఇవాళ కీలక తీర్పు ఇవ్వాల్సిన తరుణంలో ద్విసభ్య ధర్మాసనంలో ఇద్దరు జడ్జీలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కేసును విచారించిన ద్విసభ్య ధర్మాసనంలోని జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా త్రివేదీ ధర్మాసనం చంద్రబాబుకు సెక్షన్ 17ఏ వర్తిస్తుందా లేదా అన్న దానిపై ఏ నిర్ణయం తీసుకోలేకపోయింది.

స్కిల్ కేసులో తనపై సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, అరెస్టు, రిమాండ్ కు సెక్షన్ 17ఏ వర్తిస్తుందని వాదిస్తూ గతంలో ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన చంద్రబాబు.. హైకోర్టు తోసిపుచ్చడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే దీనిపై గతేడాదే విచారణ పూర్తి చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును మాత్రం సుదీర్ఘంగా రిజర్వు చేసింది. ఇవాళ తీర్పు వెలువరించిన జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా త్రివేదీ ధర్మాసనం ఈ విషయంలో మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసింది.

చంద్రబాబుకు సెక్షన్ 17ఏ వర్తించదని సుప్రీంకోర్టు బెంచ్ లో జస్టిస్ బేలా త్రివేదీ తీర్పులో తెలిపారు. అలాగే ట్రయల్ కోర్టు (విజయవాడ ఏసీబీ కోర్టు ) నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని కూడా తెలిపారు. కానీ మరో న్యాయమూర్తి జస్టిస్ అనిరుద్ధ బోస్ మాత్రం ఈ తీర్పుతో విభేదించారు. చంద్రబాబుకు సెక్షన్ 17ఏ వర్తిస్తుందన్నారు. దీని ప్రకారం చంద్రబాబును సీఐడీ అరెస్టు, దిగువ కోర్టు రిమాండ్ విధించడం కరెక్ట్ కాదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కేసుపై ఎలాంటి తీర్పూ ఇవ్వలేదు. చివరికి చంద్రబాబు క్వాష్ పిటిషన్ ను సీజేఐ నేతృత్వంలోని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది.



# నంద్యాల ఎంపీ రేసు లో వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఖాదర్ బాషా.

**- నంద్యాల ఎంపీ టికెట్ పై ఉత్కంఠ.**
**- ఎంపీ రేసులో పలువురు మైనార్టీ నేతలు.**
**- నంద్యాల పై ఆసక్తి చూపని సినీ నటుడు అలీ.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 16:
పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థిత్వాల మార్పు ప్రకంపనలు సృష్టిస్తుంది. వైసీపీ అధిష్టానం తాజాగా రెండవ జాబితాను విడుదల చేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ మంత్రి గుమ్మనూరు జయరాంను నియమించడంతో అందరి చూపు నంద్యాల పార్లమెంట్ స్థానంపై పడింది. నంద్యాల పార్లమెంటు అభ్యర్థిత్వ మార్పు సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పార్లమెంటు పరిధిలో సుమారు మూడున్నర లక్షల జనాభా కలిగిన మైనార్టీ ప్రతిపాదన అంశాన్ని వైసీపీ అధిష్టానం పరిశీలిస్తోంది. వైసీపీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా నంద్యాల నుంచి అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరుతున్నారు.
మైనార్టీల ఓటు బ్యాంకును వైఎస్సార్సీపీ వైపుకు పూర్తి స్థాయిలో తిప్పుకోవడంలో భాగంగానే వైసీపీ అధిష్టానం మైనార్టీ అభ్య ర్థిత్వల్లో ప్రతిపాదన పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ నంద్యాల అభ్యర్థిగా దాదాపు ఎన్ఎం డి ఫరూక్ ను ఖరారు చేసింది. ఇటీవలనే మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నుంచి నంద్యాల ఇన్చార్జి పోస్టును తప్పించి సీనియర్ మైనార్టీనేత, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి అంకితభావంతో పనిచేసిన ఫరూక్ కు అసెంబ్లీ ఇంచార్జిగా నియమించింది. ఈ సంఘటనలతో వైకాపా కూడా తమ అభ్యర్థిని మార్చాలని నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఎంపీ స్థానాన్ని ఒక మైనార్టీకి కేటాయి స్తే నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఒక బలమైన సందేశం ఇచ్చినట్లు అవుతుందని సీఎం జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. నంద్యాల ఉప ఎన్నికల సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్రెడ్డి మైనార్టీలు అత్యధికంగా ఉన్న నంద్యాల పార్లమెంటు నుంచి అవకాశం కల్పిస్తానని ఖాదర్ బాషాకు మాట ఇచ్చినట్లు తెలుస్తోంది. వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులుగా, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ గా ఖాదర్ బాషా ఉన్నారు.
మైనారిటీ నాయకునిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాడు. నంద్యాల జమాతే అమీర్ అబ్దుల్ కరీంతో మంచి అనుబంధం ఉంది. అప్పటి నుండే రంజాన్ మాసంలో పేదలకు ఉచితంగా చీరల పంపిణితో పాటు మసీదులకు అవసరమున్న చోట మసీదుల నిర్మాణానికి, మరమ్మత్తులకి ఇతోధికంగా డబ్బులు సాయం చేయడం ఇలా పలు సేవా కార్యక్రమాలు చేశారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలో సేవా కార్యక్రమాలతో ఈ ప్రాంతంతో 25 సంవత్సరాలుగా అన్ని వర్గాలతో సత్సంబందాలు కలిగిన వ్యక్తి, బాలాజీ కాంప్లెక్స్ లో బద్రి శెట్టి అపార్ట్మెంట్ నిర్మించిన అనుభవంతో అన్ని వర్గాలకు సుపరిచితుడు. 2009 సంవత్సరంలో చిత్తూరు జిల్లా పుంగనూరులో ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగింది. ప్రస్తుత ఎస్ఆర్ బిసి రహదారిలో ఉన్న మదరసా నిర్వాహకులు, దివంగత జమాత్ అమీర్ హాజీ అబ్దుల్ కరీమ్ భాయ్ కుమారుడు ప్రస్తుత జమాతే అమీర్ సభ్యుడైన మౌలానా రఫీతో చర్చించి పలు మసీదు, మదారసాల నిర్మాణాలకు, మరమ్మతులకు ఇప్పటికీ కూడా సేవా కార్యక్రమాలు చేస్తూ డబ్బులు ఇవ్వడం కొనసాగిస్తున్నాడు. ఇతనికి మైనార్టీల్లో మంచి పలుకుబడి ఉండటంతో వైకాపా ఎంపీకి సానుకూలంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు. 2019 ఉప ఎన్నికల్లో నంద్యాలలో తిష్ణవేసి మైనారిటీలను ఏక తాటి పైకి తెచ్చిన నాయకుడు ఖాదర్ బాషా. జగనన్న కోసం రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలను ఏకం చేసిన ఘనత ఖాదర్ భాషాకు దక్కుతుంది. అందుకు మెచ్చిన సీఎం జగన్ ఆయనకు రాష్ట్ర వైకాపా మైనార్టీ వింగ్ చైర్మన్ గా, వర్ఫ్బ బోర్డు చైర్మన్ గా సీఎం జగన్ ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించారు.
అందరిని కలుపుకుని పోయే నాయకుడు ఖాదర్ బాషా కు నంద్యాల ఎంపీ టికెట్ కేటాయిస్తే బాగుంటుందని పలువురు మేధావులు, మైనార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

# అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా తరగతులు.

**-ఎంపిడిఓ శివ నాగజ్యోతి**



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 16:
గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై రెండు రోజులపాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో శివ నాగజ్యోతి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు మండల స్థాయి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ కార్యక్రమం రెండు రోజులపాటు నిర్వహిస్తున్నారని తెలిపారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులపై బుధ, గురువారాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందని,ఈ శిక్షణ కార్యక్రమానికి మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫ్రంట్ లైన్ వర్కర్లు, ఫంక్షనల్ కమిటీ సభ్యులు తప్పక హాజరు కావాలని ఆమె తెలిపారు.

# అంగన్వాడిలా సమస్యలు పట్టించుకోకపోవడం దారుణం.



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 16:
అంగన్వాడీల సమస్యలు పట్టించుకోకపోవడం దారుణమని అంగన్వాడీ కార్యకర్త కొండమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం మహానంది తహసిల్దార్ కార్యాలయం నందు సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె 36 రోజులకు చేరుకుంది. వారు మాట్లాడుతూ పండగ రోజులను మరియు కుటుంబాన్ని వదిలేసి సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి, కొంచెం కూడా తమ మీద జాలి కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అంగన్వాడిలా సమస్యలు పరిష్కారం చేయాలని, గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, కనీస వేతనం రూ.26,000 రూపాయలు పెంచాలని, అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, నారాయణమ్మ జ్యోతి ఉషారాణి, గౌరీ,చండీ దేవి తదితరులు పాల్గొన్నారు.



# గార్గేపురం పడదాం పాడు వెంకాయపల్లె ప్రభుత్వ భూములు కాపాడండి.

ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 16:
ఫారెస్టు వంక పోరంబోకు రాస్తా భూములను కాపాడండి అనికర్నూలు నగర సమీపంలో గోకారి నగర్ నందు ఓ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రంగనాయకులు మాట్లాడుతూ గార్గేపురం. పడదాం పాడు వెంకయ్య పల్లిమిలటరీ కాలనీ ఫారెస్టు చెరువు కాలువరాస్తా పోరంబోకు.భూముల అతి సమీపం దగ్గరలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు రైతులతో కొని కొన్నామనే సాకుని అడ్డుపెట్టుకొని. ప్రభుత్వ భూములను కొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్లు అడ్డదారుల సంపాదిస్తున్నారు అసలు ఇక్కడ వెంచర్లు వేయడానికి అర్బన్ డెవలప్మెంట్ (కూడా) అధికారులు మరియు పంచాయతీ అధికారులు ఫారెస్ట్ అనుమతులు లేకుండా ఫారెస్ట్ సమీపంలో ఎలా ప్లాట్లు వెంచర్ గా ఎలా ఏర్పాటు చేశారు అని అన్నారు ప్రభుత్వ భూములు సర్వే నెంబర్లు గల వి.603-563-207189-200-201 ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎక్కడైతే ప్రభుత్వ భూములు చివర్లో మిగులుగా ఉంటాయో వాటిని అతను చేసుకొని ప్రైవేటు భూములు కొనుగోలు చేసి ప్రభుత్వ భూములను దోచుకోవాలనే ఆలోచనతోనే ఇలా అక్రమ సంపాదన తో దాచుకోవాలని ఉన్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ సర్వే పేరుతో. భూ సర్వే చేస్తుంటే మరి ఉన్నత అధికారులకు ప్రభుత్వ భూములను కాపాడాలని కనీస ఇంగిత జ్ఞానం లేకుండా పోయిందా అని ఆయన అన్నారు. ఈ ఒక్క ప్రాంతమే కాదు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా ప్రభుత్వ భూములను గబ్జా చేసుకొని వారి కను సైగల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనసాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు అర్బన్ డెవలప్మెంట్( కూడా) అధికారులు జిల్లా ఉన్నత అధికారులు కలగజేసుకొని పట్టణం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడి గబ్జాదారుల నుండి భూములను విడిపించి పచ్చని ఫారెస్టు భూములను కాపాడాలని ఆయన అన్నారు. అక్కడ ఎవరైతే ప్రముఖ వ్యాపారస్తులైన రియల్ టర్లల పై చర్యలు తీసుకొని వారిపై కేసు నమోదు చేయాలి, లేకపోతే పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి. వెంకటస్వామి.నాయకులు.సాయి. శేషు. సుబ్బరాయుడు. వెంకటయ్య





# ముగ్గులు చేరిపిన వారిపై చర్యలు తీసుకోండి.

ఆంధ్ర ప్రగతి గడివేముల జనవరి 16:
మండల కేంద్రమైన గడివేములలోని ముఖ్యంగా బీసీ కాలనీల్లో సంక్రాంతి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలు అర్ధరాత్రి వరకు వారి ఇళ్ళ ముందర రంగురంగుల పెద్ద ముగ్గులు వేసుకున్నారు. గడివేముల కు చెందిన కొంతమంది బైకులపై వచ్చి ప్రతి కాలనీలో ఉన్న ముగ్గులను చెరిపివేసి వారి పైసాచికాన్ని చూపించారు. తెల్లవారుజామున లేచి చూడగా అర్ధరాత్రి వరకు వేసిన ముగ్గులు చెపివేయడంతో స్థానిక కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముగ్గులు చెరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికే స్థానిక పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నాట్లు సమాచారం.


# అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

బేస్తవారిపేట,
ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పాత మల్లాపురంలో మంగళవారం అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని బేస్తవారిపేట ఎస్ఐ నరసింహారావు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుండి 32(180ఎం.ఎల్) మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ నరసింహారావు వెల్లడించారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ నరసింహారావు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

# ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.




ఆంధ్ర ప్రగతి పగిడాల జనవరి 16:
నంద్యాల జిల్లా నందికొట్కూరు తాలూకా ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలోపగిడాల రోడ్డు వాల్మీకి నగర్ స్కూల్ ఏరియాలోసంక్రాంతి ఆటల పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని మహిళలు ఉత్సాహంపాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎస్సై హుస్సేన్ భాష సార్ రైతు సంఘం జిల్లా నాయకులు పిక్కిలివెంకటేశ్వర్లుప్రముఖ లాయర్లుమండల వెంకట్ రాముడు మండల వెంకటేశ్వర్లురైతు సంఘం నాయకులువి సుధాకర.వి రాజు బి ఉపేంద్ర ఈ భాస్కర్ గౌడ.ఎం రామకృష్ణ బి బాలస్వామి టీ మంజునాథమధుసూదన్ గౌడపి సాయిరాంఈ లింగస్వామిఎన్ బాలు మహిళా నాయకురాలు బి లక్ష్మీదేవి బి సునీత ఈ భారతిముగ్గులు వేసిన వారిని సెలక్షన్ కమిటీ వేయడం జరిగింది ఆటల పోటీలో గెలిచినవారు. మొదటి బహుమతి ఈ ఇంద్రావతికి తులం నారా వెండి రెండో బహుమతి శివాంజలిఐదు లీటర్ల గ్యాస్ కుక్కర్ మూడో బహుమతి రామలక్ష్మిమూడు లీటర్ల గ్యాస్ కుక్కర్నందికొట్కూరు పట్టణ ఎస్సై హుస్సేన్ భాష చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేయడం జరిగింది పాల్గొని పోటీలో గెలవడం జరిగింది. వీరితోపాటు కుర్చీల ఆటలో గెలుపొందిన వారికి ఆటల పోటీల్లో పాల్గొన్న అందరికి కూడా బహుమతులు ఇవ్వడం జరిగింది



# కాంగ్రెస్ పార్టీలో చేరికలు.

**-ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 16:
నంద్యాల కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ ఆధ్వర్యంలో డాక్టర్ రెహమాన్, యూసఫ్ వారి బృందము మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ మొదటి విడత భారత్ జూడో యాత్రను కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఈ దేశంలో విద్వేషానికి తావులేదు ప్రేమను మాత్రమే పంచుతామని నిరూపించి దిగ్విజయంగా పూర్తి చేసి భారత్ జూడో న్యాయ యాత్ర ను ప్రారంభించి ఈ దేశంలో చాలా వర్గాలకు అన్యాయం జరుగుతుంది న్యాయం జరిగే వరకూ పోరాడుతామని చెప్పి యువ నాయకులు రాహుల్ గాంధీ గారు భారత్ జూడో న్యాయ యాత్రకు శ్రీకారం చుట్టిన సందర్భంగా వారి నాయకత్వాన్ని బలపరిచే విధంగా ఈ దేశాన్ని, బడుగు బలహీన వర్గాలను రక్షించాలి అంటే కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందని నమ్మడంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్. రెహమాన్ యూసఫ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, సేవ దళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు కే కే మూర్తి సంస్మరణ సభ

సత్తెనపల్లి



ప్రముఖ సీనియర్ జర్నలిస్టు కోటా కృష్ణమూర్తి గారి సంస్కరణ సభ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి దళిత మహాసభ ఉపాధ్యక్షులు కొరబండి ఆంథోని అధ్యక్షత వహించారు. సత్తెనపల్లి లో ఆయన ఎన్నో వార్తాపత్రికలకు జర్నలిస్టుగా పనిచేసే ఎంతో పేరు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఆయన కేకే న్యూస్, కేకే మ్యూజిక్, రాగ మంజరి,మొదలగు వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి లేటెస్ట్ న్యూస్, కొత్తవారితో పాటలు పాడిస్తూ ఆయన పాడుతూ ప్రజలకు ఈ వాట్సాప్ న్యూస్ ద్వారా చాలా మంది మన్నలను పొందాడు. ఈనెల 5వ తారీఖు ఉదయం ఆయన మరణించడం చాలా విచారకరం. మూర్తి సత్తెనపల్లిలో ఒక మంచి పుస్తకం లాంటివాడు. ఈ కార్యక్రమంలో దాసరి జ్ఞానరాజ్ పాల్, కొరంపల్లి హనుమంతరావు, షేక్ చాంద్ భాషా, మాతంగి సాంబశివరావు, కె.బీ .ఆర్ జె ప్రసాద్, రొంపిచర్ల పురుషోత్తం, పరివర్తన కిషోర్ తుమ్మలగుంట రామకృష్ణ, మంగళ పూరి శంకర్ కుక్కుమల్ల దేవానంద్, జిల్లెల్ల పాల్ రాజు, కేకే మూర్తి కూతురు ప్రముఖ న్యాయవాది కోటా దీప్తి, రోహిణి కృష్ణ మొదలగువారు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# ఆర్టీసికి కలసివచ్చిన సంక్రాంతి రద్దీ

**- ఒక్కరోజే 12 కోట్ల ఆదాయం రాక - 9కోట్లు దాటిన మహిళల జీరో టిక్కెట్లు**

హైదరాబాద్,జనవరి16 :
సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు భారీ సంఖ్యలో తమ సొంతూళ్లకు తరలివెళ్లారు. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు కూడా వెళ్లిపోయారు. ప్రజలు తమ సొంతూళ్లకు వెళ్లేందుకు టీఎస్ ఆర్టీసీ బస్సులను వినియోగించుకున్నారు. 13వ తేదీన 52.78 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. దీంతో ఆర్టీసీకి ఆ ఒక్కరోజే రికార్డు స్థాయిలో రూ. 12 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. మరో వైపు మహిళలకు జారీ చేసే జీరో టికెట్లు 9 కోట్లు దాటినట్లు తెలిపారు. ఈ నెల 11న 28 లక్షల మంది, 12న 28 లక్షల మంది, 13న 31 లక్షల మంది ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. పండుగ సమయంలో ప్రయాణించే మహిళల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంటుందని ముందే గ్రహించిన ఆర్టీసీ.. అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేసింది. ముందుగా 4,484 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని భావించింది. కానీ ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఈ నెల 11, 12, 13 తేదీల్లోనే 4,400 ప్రత్యేక బస్సులను నడిపినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తంగా 6,261 ప్రత్యేక బస్సులను నడిపినట్లు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రయాణికుల్ని వారి గమ్యస్థానాలకు చేర్చినట్లు అధికారులు స్పష్టం చేశారు. నష్టాలతో నడుస్తున్న ఆర్టీసీకి సంక్రాంతి పండుగ సీజన్ లాభాలను తెచ్చిపెట్టింది. ఉన్నత చదువులు, ఉద్యోగాల రీత్యా హైదరాబాద్ స్థిరపడిన పలువురు పండుగ సందర్భంగా తమ స్వస్థలాలకు తరలి రావడంతో ఆదాయం భారీగా సమకూరిందని సమాచారం. విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించడంతో కళాశాలల్లో చదువుకునే యువతీ యువకులు కూడా తమ సొంత గ్రామాలకు తరలిచ్చారు. ఉద్యోగాలు చేసే వారు కూడా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చేరుకున్నారు. ముందస్తు



రిజర్వేషన్ చేసుకుని ఆర్టీసీలో ప్రయాణించారు. అయినా సీట్లు దక్కని చాలా మంది ప్రైవేట్ ట్రావెల్స్ ఆశ్రయించారు. ఇదే అదనుగా
భావించి రోజూ వారీ ఛార్జీల కంటే ప్రైవేట్ వాహనాల యాజమాన్యాలు ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేయడంతో వారికి కూడా బాగా కలసి వచ్చింది. సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులు ఆదిలాబాద్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఆదిలాబాద్, ఉట్నూర్, నిర్మల్, భైంసా, ఆసిఫాబాద్, మంచిర్యాల డిపోల నుంచి రెగ్యులర్ నడిపే బస్సులతో పాటు అదనపు సర్వీసులను నడిపారు.
రెగ్యులర్ నడిచే బస్సులతో పాటు అదనంగా ఏర్పాటు చేసిన బస్సులతో సౌకర్యం కల్పించారు. దీంతో ఆర్టీసీకి సంక్రాంతి పండుగ రోజుల్లో భారీగా ఆదాయం సమకూరింది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఆరు డిపోల నుంచి హైదరాబాద్ నుంచి ప్రతి రోజూ నడిచే బస్సులతో పాటు అదనపు బస్సులను ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగ ముగిసిన అనంతరం 16తేదీ మంగళవారం నుంచి 20తేదీ వరకు ప్రయాణికు లను హైదరాబాద్ చేరవేసేందుకు కూడా అదనపు సర్వీసులను నడుపుతున్నారు. హైదరాబాద్ నుంచి వివిధ జిల్లాలకు బస్సులు నడుస్తాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అప్పటికప్పుడు అదనపు బస్సులు నడిపారు. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్ జిల్లాలకు వెళ్లేందుకు కూడా ప్రత్యేక బస్సులు వేశారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించారు. ఆర్టీసీ బస్ స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడు తుండడంతో సంక్రాంతి పండుగ రోజుల్లో అధికంగా ఆదాయం సమకూరిందని సమాచారం. సంక్రాంతి పండుగ సీజన్ దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ఛార్జీలను అమాంతం పెంచారు. ఆర్టీసీ సంస్థకు వస్తున్న నష్టాలను దృష్టిలో ఉంచుకొని అదనపు బస్సులకు ఛార్జీలు పెంచకుండా ఆదాయాన్ని రాబట్టుకున్నారు. ప్రైవేట్ సంస్థలకు భారీగా ఆదాయం సమకూర్చింది.

# కొత్తకొండ జాతరకు పోటెత్తిన భక్తులు

**-కోరమీసాలు సమర్పించుకున్న ప్రజలు**

వరంగల్,జనవరి16 :
కొత్తకొండ వీరన్న జాతరకు భక్తులు పోటెత్తారు. మకర సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతాయి. ఉత్సవాల్లో భాగంగా భోగిని పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. కోర మీసాలు సమర్పిస్తే కోరిన వరాలు అందిస్తాడని భక్తుల విశ్వాసం. ఉదయం నుంచే భక్తుల తాకిడి అధికమైంది. వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, ఆదిలాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామికి మొక్కులు సమర్పించుకున్నారు. స్వామి దర్శనం కోసం భక్తులు రెండు గంటల పాటు వేచి చూశారు. భక్తులకు ఆలయ పాలక మండలి అన్ని వసతులు సమకూర్చింది. కోరిన కోర్కెలు తీర్చే వీరన్నకు భక్తులు కోరమీసాలు సమర్పించుకోగా, స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన గుమ్మడికాయలతో మహిళలు స్వామివారికి సమర్పించారు. ఆలయంలో ఏటా ఆనవాయితీగా వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన దామెరుప్పుల వంశీయులు వీరబోనం సమర్పిస్తారు. ఉల్లిగడ్డదామెర, కడిపికొండ నుంచి హాజరైన వీరు స్వామి వారికి నైవేద్యం సమర్పించే ఆనవాయితీగా వస్తుంది. శివసత్తుల పూనకంతోపాటు వీరశైవులు వీరఖడ్గం చేతబూని నృత్యం చేస్తూ దప్పుచప్పుళ్ల మధ్య వీర బోనాన్ని ఆలయం చుట్టూ ప్రదర్శించి వీరభద్రునికి సమర్పించారు. ఈ తంతు సుమారు రెండు గంటలపాటు నిర్వహించారు. ర్యాలీలో భాగంగా ఎడ్లబండ్లు ఆలయం చుట్టూ తిరిగాయి. వీరబోనం వెంట వేలాది భక్తులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

**రెండురోజులు భారీగా తరలివచ్చిన నగరవాసులు - ఆక్టుటకున్న బసవన్నలు, హరిదాసుల సంకీర్తనలు**

హైదరాబాద్,జనవరి16
పల్లె సొగసులు... ప్రకృతి అందాలతో నగర ప్రజలకు ఓ గ్రామీణ ప్రాంతంగా ఆకట్టుకుంటున్న శిల్పారామంలో సంక్రాంతి సందడి నగరవాసులను ఆకట్టుకుంది. పల్లెలకు వెళ్లలేకపోయిన పట్టణవాసులు సంక్రాంతి వేడుకలను ఇక్కడ ఆస్వాదించారు. భోగిమంటలు, రంగురంగుల రంగవల్లికలతో శిల్పారామం స్వాగతం పలుకింది. బసవన్నల నృత్యాలు, హరిదాసుల సంకీర్తనలతో సందడి సందడిగా మారింది. సోమ,మంగళవారాల్లో శిల్పారామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శిల్పారామం
లో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాత్రి వరకు గంగిరెద్దు విన్యాసాలు హైలెట్‌గా నిలిచాయి., ఓ పక్క నగర వాసులు పల్లెటూర్లకు బయల్దేరి వెళ్లారు. దీంతో నగరంలో ఉన్న ప్రలకు శిల్పారామం సంక్రాంతి సంబరాలను చేరువ చేసింది. నగరంలో ఉండే తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాన్ని కాపాడేందుకు శిల్పారామం సొసైటీ వారు పల్లెవాతావరణం తలపించేలా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రకృతి పర్యావరణ, సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన శిల్పారామంలో ఉదయం 11గంటల నుంచి గంగిరెద్దుల నృత్యాలు, హరిదాసుల సంకీర్తనలు, బుడగ దేవర నృత్యాలు, బుడబుక్కల వేషధారణలు ఆకట్టుకున్నాయి. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మెదక్, రంగారెడ్డి జిల్లాల కళాకారులు గంగిరెద్దులతో పలు విన్యాసాలు చేయించి సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. సంక్రాంతి ముగ్గులు అందరి మనస్సులు దోచుకున్నాయి. భారీగా పిల్లా పాపలతో తరలిచ్చిన ప్రజలు ఎంజాయ్ చేశారు. నగరం నలుమూలల నుంచి వచ్చే సందర్శకులతో
శిల్పారామం కిటకిటలాడింది. శనివారం భోగి, ఆదివారం సంక్రాంతి సందర్భంగా పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో సైబర్‌టవర్ నుంచి హైటెక్స్ కమాన్ వరకు రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్కు చేశారు. దీంతో శిల్పారామంలో ఎక్కడిక్కడే వాహనాలు రోడ్లపై నిలిచిపోవడంతో ఇబ్బందులు పడ్డారు.
హైటెక్ సిటీలోని శిల్పారామానికి జనాలు క్యూ కట్టారు. శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో ప్రజలు భారీగా తరలివచ్చారు. పల్లె వాతావరణంతో అక్కడ సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గంగిరెద్దులు విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి. పండగ ప్రత్యేకతలు పిల్లలకు తెలిసేలా కార్యక్రమాలు రూపొందించారు. వీటిని చూసేందుకు జనం భారీగా తరలివస్తున్నారు. దీంతో శిల్పారామానికి వచ్చే రహదారులన్నీ ట్రాఫిక్ జామ్ అయ్యాయి. శిల్పారామానికి వచ్చి వెళ్లే రూట్లలో కిలో మీటరు కొద్దీ వాహనాలు నిలిచిపోవడంతో జనాలు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలతోపాటు హైదరాబాద్ నగరంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా కొనసాగాయి. సంక్రాంతి సంబురాల్లో భాగంగా శిల్పారామంలో గంగిరెద్దుల విన్యాసాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కూచిపూడి, భరతనాట్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, హరిదాస్ కీర్తనలతో నగరంలోని శిల్పారామం మార్మోగిపోయింది. సంక్రాంతి వేడుకల్లో పాల్గొని.. సాంస్కృతిక కార్యక్రమాలు చూసేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో శిల్పారామానికి తరలివచ్చారు. వినీలాకాశంలో రివ్వున ఎగిరే పతంగులు గల్లీల్లోనూ ఎగిరాయి.

# పండగవేళ పలు కుటుంబాల్లో విషాదం

**పతంగులు ఎగరవేస్తూ 9మంది మృతి**

హైదరాబాద్,జనవరి16 :
సంక్రాంతి పండగ పలువురి కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఎంతో ఉత్సాహంతో గాలిపటాలు ఎగురవేసిన పలువురు యువకులు, చిన్నారులు అనుకోకుండా మృత్యువు బారిన పడ్డారు. కొందరు గాలిపటాలు విద్యుత్ తీగలకు ఇరుక్కోవడంతో వాటిని తీస్తుండగా విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గాలిపటాలు ఎగురవేస్తూ భవనాల పైనుంచి పడి మృతి చెందారు. దీంతో తెలంగాణ గాలిపటాల కారణంగా ఇప్పటి వరకు 9 మంది మృతి చెందారు. బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్‌లో పతంగులు ఎగురవేస్తూ ఓ యువకుడు బలి అయ్యాడు. అలాగే యాప్రాల్‌లోనే గాలిపటం ఎగురవేస్తూ భువన్ సాయి అనే బాలుడు నాలుగవ అంతస్తు పైనుంచి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాలుడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇటు మధురానగర్‌లోనూ విషాదం చోటు చేసుకుంది. పతంగులు ఎగురవేస్తూ చౌహన్ దేవ్ (23) అనే యువకుడు మృతి చెందాడు. మధురానగర్ రహ్మత్‌నగర్‌లోని ఐదంతస్తుల భవనం పైనుంచి పడిపోవడంతో చౌహన్ దేవ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే చౌహాన్ మృతిపై తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చౌహాన్ స్నేహితులపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలా సంక్రాంతి పండుగ వేళ హైదరాబాద్ నగరంలో వరుస విషాదాలు ఆయా కుటుంబాలను కలచివేశాయి. ఇప్పటివరకు గాలిపటాలు ఎగురవేస్తూ 9మంది మృతి చెందారు. రహ్మత్‌నగర్‌లో స్నేహితు లతో కలిసి గాలిపటాలు ఎగరవేయడానికి వెళ్లిన కపిల్ దేవ్ (23) అనే యువకుడు ఐదంతస్తుల భవనంపై నుంచి ప్రమాదశాత్తూ కిందపడి మృతి చెందాడు. అతడి మృతిపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగురు స్నేహితుల ప్రమేయంపై అనుమానంతో కుటుంబ సభ్యులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా మంగళవారం ఒక్క రోజే ఇద్దరు మృతి చెందారు.



# 360 డిగ్రీల్లో తిప్పేస్తున్నావ్ గా అమ్మడు!


డిజైనర్ దుస్తుల ఎంపికలో మృణాల్ మాత్రం సంథింగ్ స్పెషల్ అనే అనాలి. మిగతా భామలకు కొంచెం భిన్నమైన దుస్తులు..భంగిమలతో ఆకట్టుకుంటుంది. మరాఠీ అందం మృణాల్ బ్యూటీ ని వర్ణించడమేలా! అమ్మడి బ్యూటీకి ఫిదా కానిది ఎవరు? మృణాల్ బ్యూటీకి లాక్ అవ్వాలంటే అందమైన నవ్వు ఒకటి చాలదా! అంతకు మించి చేస్తే ఆ బ్యూటీ దాడిని తట్టు కోగలమా? అవును ఈ వీడియో చూసిన తర్వాత ఈ సందేహం రాకమానదు. అమ్మడు ఈ వీడియోలో అంత అందంగా ముస్తాబై కవ్వించేస్తుంది మరి. పువ్వల డిజైనర్ ఔట్ ఫిట్ లో మృణాల్ బ్యూటిని వర్ణించాలంటే ఆ కవులే దిగిరావాలి. ఈ ఫోటో షూట్ లో అంత అందంగా కనిపిస్తుంది. మృణాల్ ముస్తాబైన విధానం...కొంటె చూపులు...కళ్లకు అద్దిన ఐటెక్స్..గాలికి విరబూసిన ఆ కురులు..వాటిని చేతులతో అలా నెరుముతూ కెమెరా వైపు చూస్తూ ఇచ్చిన ఫోజులకు ఫిదా కావాల్సిందే. కుర్రాళ్లంతా రౌండ్ ది క్లాక్ 360 డిగ్రీలు తిరగాల్సిందే. ప్రస్తుతం ఆ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. కామెంట్ బాక్సులో మృణాల్ బ్యూటీని ఉద్దేశించి అదే తీరున కామెంట్లు కనిపిస్తున్నాయి. డిజైనర్ దుస్తుల ఎంపికలో మృణాల్ మాత్రం సంథింగ్ స్పెషల్ అనే అనాలి. మిగతా భామలకు కొంచెం భిన్నమైన దుస్తులు..భంగిమలతో ఆకట్టుకుంటుంది. ఎక్కువగా పువ్వుల డిజైన్స్ ఎంపిక చేసుకోవడం అమ్మడి ప్రత్యేకత. వాటిలో మరింత అందంగా కనిపిస్తుంది. వాటిలో ఆ బ్యూటీని ఆ స్వాదించే వారికే ఆ కిక్ దొరుకుతుందన్నది అభిమానుల మాట. ఇక మృణాల్ కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. పట్టిందల్లా బంగారమే అవుతుంది. 'సీతారామం' తర్వాత రిలీజ్ అయిన రెండవ సినిమా 'హాయ్ నాన్న'తో మంచి విజయం దక్కించుకున్న సంగతి తెలిసిందే. సినిమా కమిట్ మెంట్లు...రిలీజ్ లు ఆలస్యమైనా హిట్ కంటెంట్ తోనే ప్రేక్షకుల ముందుకొస్తుంది. తళుకు బెళుకు రాళ్లు తట్టదేలా..నిక్కమైన నీలమొక్కటి చాలు అంటూ ముందుకు సాగుతుంది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ సరసన 'ఫ్యామిలీ స్టార్' లో నటిస్తోన్న సంగతి తెలిసిందే.



# వైట్ బికినీలో స్టన్నింగ్ గా లవ్లీ బ్యూటీ

ఆ తర్వాత సుశాంత్ నటించిన అడ్డా, మంచు విష్ణు రౌడీ సినిమాల్లో నటించింది. ఆది సాయి కుమార్ హీరోగా నటించిన లవ్లీ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది శాన్వి శ్రీ వాత్సవ. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది ఈ ముద్దుగుమ్మ. లవ్లీ సినిమాలో తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. ఆ తర్వాత సుశాంత్ నటించిన అడ్డా, మంచు విష్ణు రౌడీ సినిమాల్లో నటించింది. తెలుగులో వరుస అవకాశాలు వచ్చినా.. ఈ అమ్మడికి విజయాలు దక్కలేదు. దీంతో టాలీవుడ్ కు బై బై చెప్పేసి శాండిల్ వుడ్ కు చెక్కేసింది. అక్కడి వరుసగా మంచి సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్ హోదాను దక్కించుకుంది. మరి తెలుగు సినిమాల్లో అస్సలు కనిపించడం లేదు. అయినప్పటికీ సోషల్ మీడియాల ద్వారా తెలుగు అభిమానులకు చాలా దగ్గరగా ఉంటోంది. రెగ్యులర్ గా తనకు సంబంధించిన అన్ని అప్డేట్స్ తోపాటు పర్సనల్ విషయాలను షేర్ చేసుకుంటోంది. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫొటోలు అప్లోడ్ చేస్తూ గ్లామర్ షో చేస్తోంది. ఇక గత కొన్ని రోజులుగా ఈ ముద్దుగుమ్మ అందాల ఆరబోతకు హద్దే లేకుండా పోతుంది అని చెప్పొచ్చు. వెకేషన్ కు తరచూ వెళ్తా అక్కడి దిగిన ఫొటోలను షేర్ చేస్తూ సందడి చేస్తోంది. సంక్రాంతి స్పెషల్ గా హీరోయిన్లు ట్రెడిషనల్ తోపాటు క్లాసిక్ ఔట్ ఫిట్లలో దిగిన ఫొటోలను షేర్ చేస్తున్నారు. శాన్వి మాత్రం పొట్టి డ్రెస్ లో స్టన్నింగ్ పోజులిచ్చింది. వైట్ కలర్ చిన్న టాప్ లో కొంటెగా చూస్తూ ఫిదా చేసింది. నడుము మడతలు చూపిస్తూ కిక్కెక్కిస్తోంది. ఇక శాన్వి ఫొటోలు చూడగానే అభిమానులు పిల్ల భలే.. ఫిగర్ భలే.. అంటూ పాటలు అందుకుంటున్నారు. ప్రస్తుతం శాన్వి పిక్స్ వైరల్ గా మారాయి. కన్నడలో వరుస ఆఫర్లతో దూసుకెళ్తున్న శాన్వి.. మాస్టర్ పీస్, భలే జోడీ, సుందరాంగ జాన, సహేబా, తారక్, ముఫ్తి వంటి సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. అవనే శ్రీమన్నారాయణ, పొగరు వంటి చిత్రాల్లో నటించి మంచి క్రేజ్ సంపాదించుకుంది. త్రిశూలం, రాంటీ చిత్రాల్లో నటిస్తోంది. ఏది ఏమైనా ఈ క్యూట్ బ్యూటీ తెలుగు సినిమాల్లో మళ్లీ యాక్ట్ చేయాలని ఆమె ఫ్యాన్స్ కోరుతున్నారు

# సంక్రాంతి సామ్.. ఎంత అందమే..



పూర్తిగా ఆరోగ్యం కుదుటపడిన తర్వాతే ఇండియాకు తిరిగి రావాలని ప్లాన్ చేసుకుందట. టాలీవుడ్ హీరోయిన్ సమంత గత కొన్ని నెలలుగా సినిమాలకు బ్రేక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. చివరిగా ఖుషి సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ సినిమా పూర్తయిన వెంటనే విదేశాలకు వెళ్లిపోయింది. అక్కడే విశ్రాంతి తీసుకుంటోంది. పూర్తిగా ఆరోగ్యం కుదుటపడిన తర్వాతే ఇండియాకు తిరిగి రావాలని ప్లాన్ చేసుకుందట. ఇప్పటికే కొన్ని నెలలు సమయాన్ని అక్కడే గడిపేస్తోంది. ఇటీవలే న్యూఇయర్ సెలబ్రేషన్స్ ను కూడా విదేశాల్లోనే చేసుకుంది సామ్. ఓ బీచ్ ఒడ్డున వేడుకలను జరుపుకుంది. నైట్ వేర్ డీప్ బ్యాక్ లో అందాలను ప్రదర్శిస్తూ స్టన్నింగ్ పోజులిచ్చింది. అందుకు సంబంధించిన పిక్.. ఓ రేంజ్ లో వైరల్ అయింది. తాజాగా సంక్రాంతిని సమంత సింపుల్ గా చేసుకుంది. అందుకు సంబంధించిన పది పిక్స్ ను షేర్ చేసింది. ఒక్కో ఫొటోకు సింపుల్ క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఫస్ట్ పిక్ లో బ్రౌన్ కలర్ లాంగ్ డ్రెస్ లో హ్యాపీ మూడ్ లో స్మైల్ తో ఆకట్టుకుంటోంది సామ్. ఇక రెండు, మూడు ఫొటోల్లో గాలిపటం ఎగరేసినట్లు చెప్పింది. భోగీ మంట వేసుకున్నట్లు ఫోర్త్ ఫొటోలో చెప్పింది. పెద్ద పండుగ సందర్భంగా తలంటు స్నానం చేసినట్లు ఐదో పిక్ ద్వారా చెప్పింది. సంక్రాంతి స్పెషల్ రంగోలిని షేర్ చేసింది. ఏడో ఫొటోలో పూలను, ఎనిమిదో పిక్ లో ఇంటి డెకరేషన్ ను చూపించింది. ఇక లాస్ట్ రెండు పిక్స్ లో తన పెట్స్ ను చూపించింది. ప్రస్తుతం సామ్ చేసిన ఇంట్రెస్టింగ్ పోస్ట్ ఫుల్ వైరల్ గా మారింది. సమంత సెలబ్రేషన్స్ సింపుల్ గా అదిరిపోయాయంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సంక్రాంతి విషెస్ చెబుతున్నారు. హ్యాపీ మోడ్ లో సమంత చాలా కూల్ గా ఉందని అంటున్నారు. సామ్ ను అలా చూడడం సంతోషంగా ఉందని చెబుతున్నారు. అయితే సమంత కమ్ బ్యాక్ తర్వాత బాలీవుడ్ సినిమా చేస్తుందా లేదా టాలీవుడ్ సినిమా చేస్తుందో అనే విషయం పైన ఇంకా క్లారిటీ రాలేదు. ఇప్పటికే బాలీవుడ్ లో సిటాడెల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. ఇది రిలీజ్ కావాల్సి ఉండగా ఇప్పటి వరకు ఈ వెబ్ సిరీస్ కు సంబంధించి ఎలాంటి అప్డేట్లు కూడా రాలేదు. పోస్ట్ ప్రొడక్షన్ వరకు ఎంతవరకు వచ్చిందనే విషయం మాత్రం ఇంకా తెలియడం లేదు. సమంత వెళుతూ వెళుతూ బాలీవుడ్ లో భారీ ప్రాజెక్ట్ లు చేసేలా ప్లాన్ చేసుకుని వెళ్లిందని వార్తలు వినిపిస్తున్నాయి. హిందీ పరిశ్రమలో సమంత నిలదొక్కుకునేందుకు పలు రకాల ప్రయత్నాలు చేస్తోందని సమాచారం. అలాగే హీరోయిన్ తాప్సీ నిర్మాణంలో కూడా ఒక సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. మరి వీటిపై అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాలి.



# ఆకుపచ్చ కోకలో విశ్వక్ బ్యూటీ..

## -సంక్రాంతి సెలెబ్స్ ఇలా!

తెలుగు తెరపై పొడగరి హారోయిన్లలో నివేదా పేతురాజ్ ఒకరు. మంచి హైట్.. అందుకు తగ్గ పర్సనాలిటీతో పడగొట్టేస్తుంది తెలుగు తెరపై పొడగరి హారోయిన్లలో నివేదా పేతురాజ్ ఒకరు. మంచి హైట్.. అందుకు తగ్గ పర్సనాలిటీతో పడగొట్టేస్తుంది. హైట్ వల్ల ఈ బ్యూటీ ఇటు మోడ్రన్ డ్రెస్ లో ఎంత అందంగా ఉంటుందో అటు చీరకట్టులోనూ అంతే అట్రాక్టివ్ గా ఉంటుంది. సాధారణంగా మీడియం హైటున్న హీరోయిన్లకు మాత్రమే ఎక్కువగా అవకాశాలు వస్తాయి. %ూశ్రీఖఎవీబ్వ / ాశీఖనవను: 1.19% ఖీబశ్రీశ్రీంఎతీవవఅ% అంతకుమించి ఉంటే పొడగరి కథానాయకులతోనే జట్టు కట్టాలి. అందువల్లనే కాస్త హైటున్న హీరోయిన్లకు అవకాశాలు తక్కువగానే వస్తుంటాయి. అలా తనకు వచ్చిన అవకాశాలను నివేదా పేతురాజ్ సద్వినియోగం చేసుకుంటూ వెళుతోంది. ఇటీవలే విశ్వక్ సేన్ దాస్ కా ధమ్కీ చిత్రంలో హీరోయిన్గా నటించిన నివేదా, తన గ్లామర్తో పాటు పర్ఫార్మెన్స్తో ఆడియెన్స్ను ఇంప్రెస్ చేసింది. మరోవైపు, సోషల్ మీడియాలో వరుస ఫొటో షూట్స్ తో సందడి చేస్తుంటుందీ అమ్మడు. మోడ్రన్ ఔట్ ఫిట్స్ తోపాటు చీరల్లో అందాలు ఆరబోస్తుంటుంది. తన లుక్స్ తో కుర్రకారు మతులు పోగుడుతోంది. తాజాగా సంక్రాంతి స్పెషల్ ఫొటోలను షేర్ చేసింది. ప్యారెట్ గ్రీన్ కలర్ శారీ, పింక్ బ్లౌజ్ తో దిగిన పిక్స్ ను పంచుకుంది. తన ఫ్యాన్స్ కు సంక్రాంతి విషెస్ చెప్పింది. ఈ సింపుల్ చీరలో నివేదా చాలా అందంగా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మిసెస్ బ్యూటీ అంటూ ఆమె ఫొటోలను రీషేర్ చేస్తున్నారు. లైకుల వర్షం కురిపిస్తున్నారు. హ్యాపీ పొంగల్ నివేద బేబీ అంటూ కామెంట్స్ బాక్స్ ను ఫిల్ చేసేస్తున్నారు. ఆకు పచ్చకోక అదిరిపోయిందని చెబుతున్నారు. . శ్రీ విష్ణు మెంటల్ మదిలో సినిమాతో తెలుగు వాళ్లకు హీరోయిన్?గా పరిచయమైంది నివేద. ఈ మూవీ తర్వాత బ్రోచెవారెవరురా, చిత్రలహరి, అల వైకుంఠపురములో సినిమాల్లో తళుక్కుమంది. రెడ్ మూవీలో పోలీస్? గా, విరాటపర్వంలో కీలక పాత్రతో అలరించిన గ్లామర్ బ్యూటీ.. విశ్వక్ సేన్?తో పాగల్, దాస్ కా ధమ్కీ సినిమాలతో ఆకట్టుకుంది. అలాగే బ్లడీ మేరీ, బూ చిత్రాలతో ఓటీటీల్లో కూడా ఎంట్రీ ఇచ్చింది